# అమ్మ చెప్పిన కథలు



# విషయ సూచిక


ముందుమాట 1

డా॥ మాడుగుల అనిల్‌కుమార్‌గారి మాట 3

1. వినాయకుడు – వ్యాపారి 6

2. చెవి మీద వెంట్రుకలు 9

3. అల్లుని కథ 11

4. ఉంపుడుగత్తెకు జందెము 14

5. కొత్త పెళ్ళికొడుకు 16

6. కాకమ్మ – గువ్వమ్మ 18

7. ఈగ ఇల్లు ఆలికిన కథ 20

8. పెళ్ళాము ఎంగిలి తిని కాశీకి వెళ్ళిన కథ 23

9. నక్కలవారు బొక్కలు తోడుతున్నారు 27

10. ఏక్ దో తీస్ తిరుమలరాయని కథ 31

11. జ్యేష్ఠ – ఆషాఢాల కథ 34

# ముందుమాట

ఒక జాతి సంస్కృతి కథలద్వారా సులభంగా తెలుసుకోవచ్చంటారు. అది నిజమే కదా! కథలద్వారా మనకెన్నో విషయాలు తెలుస్తున్నాయి. ఆచార వ్యవహారాలూ, కట్టుబాట్లు, నడవడి, మనిషి ప్రవర్తన వంటివన్నీ కథల్లో అంతర్లీనమై మన సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. కథలెప్పుడు పుట్టాయో ఎవరికీ తెలియదు. సమాజ పరిపక్వ పరిణామంలో వింత వింత పోకడలతో అవతారమెత్తినవే ఈ కథలు. వాటిలో కొన్నేమో నీతి కథలు. వీటి ఇతివృత్తం సంఘానికి నీతి బోధించడానికి ఉపయోగపడుతుంది. మరి కొన్నేమో జానపద కథలు. ఊహకు రెక్కలు తొడుక్కొని పుట్టినవి. మరి కొన్ని ఎవరో కొందరు వ్యక్తుల ప్రధాన పాత్రలగా ఆవిర్భవించాయి. మరి కొన్ని ఏవో సామెతల వూతబడితో పుట్టినాయి. మరికొన్ని హాస్య ప్రధానమైనవి. పిల్లల కోసం ఇతివృత్తాన్ని నిర్మించి వ్రాసినవి మరికొన్ని. ఇలా చెప్పబోతే బోలెడన్ని వైరుధ్యాలున్నాయి కథలలో.

ఈ చిన్ని పుస్తకంలో సంకలనం చేసినవి నేను చిన్నప్పుడు మా తల్లిదండ్రుల, మా తాత ముత్తాతలవద్ద విన్నవి. అప్పట్లో కథల పుస్తకాల ప్రాచుర్యం అంతగా లేకపోవడంవల్ల, ఉన్నా పుస్తకాలు కొనే సామర్థ్యం లేకపోవడం కారణంగా మౌఖికంగానే తరతరాల పిల్లల మస్తిష్కాల్లోకి వెళ్ళిపోయాయి. నా పిల్లలకు, నా మనుమలుకూ, మనమరాళ్ళకు కూడ ఈ కథలు చెప్పాను. వీటిలో నీతి మాత్రమే ఇతివృత్తంగా ఉండటం కాదు, కొద్దో గొప్పో హాస్యంకూడ మిళితమై పిల్లల ఊహాశక్తిని పెంచడానికి ఉద్దేశించినవి ఉన్నాయి. నా ఉద్దేశంలో పిల్లలకు ఆరేళ్ళు వచ్చేవరకు హాయిగా ఈ కథలు చెప్పొచ్చు. బాగా చెప్తే పదే పదే చెప్పిన కథనే చెప్పించుకోవటం అనుభవ పూర్వకంగా గ్రహించాను. వీటివలన ధారణాశక్తి పుష్కలంగా పెరుగుతుందంటే ఏ మాత్రం సందేహం లేదు.

తరతరాలుగా రాయలసీమ ప్రాంతంలో చెప్పుకు వస్తున్న ఈ కథల సమాహారాన్ని పుస్తకంగా పొందుపరచడం జరిగినది. చదివి సంతోషిస్తారని, పిల్లలకు చెప్పి వారి బుద్ధి కుశలతకు తోడ్పడుతరాని ఆశిస్తున్నాను.

నేను చెప్పిన ఈ కథలను పుస్తక రూపంలో గ్రంథస్థం చేసిన నా కుమారుడు నాగరాజరావుకు నా ఆశీస్సులు. చక్కని బొమ్మలను పిల్లలకు ఇష్టమయ్యేటట్టు సమకూర్చిన నా మనుమరాలు దీప్తికి నా ఆశీస్సులు.

అష్టావధాని మాడుగుల అనిల్ మాకు దగ్గరి బంధువు. పుస్తక పరిచయం చేశాడు. అతనికి నా ఆశీస్సులు.

ఇట్లు
సర్వజన శ్రేయోభిలాషిణి
కరణం అన్నపూర్ణమ్మ

# 1. వినాయకుడు - వ్యాపారి



పూర్వం ఉజ్జయిని అనే మహానగరంలో కంకుభట్టు అనే బ్రాహ్మణుడు నివసించేవాడు. ఒకనాడాయిన పౌరోహిత్యం కోసం పొరుగూరు వెళ్తూ పరధ్యానంతో దారి తప్పాడు. అదసలే అడవిదారి. పైగా చీకటి పడుతోంది. చిన్నగా వర్షంకూడ పడడంతో తాను దారి తప్పిన సంగతి తెలిసింది కంకుభట్టుకు. లోలోపల భయపడి ఎవరైనా కనిపిస్తారేమోనని కేకలు వేసాడు. లాభంలేదు. ఈ రాత్రికి ఎలా తలదాల్చుకోవడం? 'నమో వినాయక, నమో వినాయక' అంటూ ఓ పాడుబడిన కట్టడము వైపుకు సాగిపోయాడు.

ఏమాశ్చర్యం! అదొకప్పటి శివాలయం. పార్వతీసమేత పరమేశ్వరుడు, గణపతి విగ్రహాలు సాలెపురుగు గూళ్ళ మధ్యలో కన్పించాయి. ఆ రాత్రికెలాగో అక్కడ తలదాచుకున్నాడు. కంకుభట్టుకా రాత్రి కలలో పరమేశ్వరుడు ప్రత్యక్షమైనట్టనిపించింది. తెల్లవారగానే పట్టరాని సంతోషంతో ఉజ్జయిని చేరుకొని

జరిగిందంతా తన భార్యకు చెప్పాడు. ఆ రోజే ఇద్దరూ కొందరి ఊరివాళ్ళ సహాయంతో అక్కడకు చేరుకొన్నారు. ముళ్ళపొదలు, సాలెగూళ్ళు తొలగించి చక్కగా ఆవుపేడతో అలికి, ముగ్గులు పెట్టి, దీపాలు వెలిగించి సంతర్పణ చేశారు. ఆనాటి నుండి కంకుభట్టు ఆ గుడి దగ్గరే నివాసమేర్పరచుకున్నాడు. ప్రతిరోజు దేవతార్చన అతని దినచర్య అయ్యింది. ఒకనాడు పేరయ్య అనే వ్యాపారి ఆ దేవాలయానికి వచ్చాడు. ప్రయాణ బడలికతో ఆ రాత్రికి దేవాలయంలోనే పడుకొన్నాడు. రాత్రి బాగా ప్రొద్దు పోయింది. ఏదో అలికిడి కావడంతో మెలకువ వచ్చింది పేరయ్యకు. 'ఓరే గణపతీ! కంకుభట్టు ఈ దేవాలయాన్ని ఉద్ధరించి రోజూ అర్చన చేస్తున్నాడు. అతనికేమైనా ఇచ్చావా' అన్న పరమశివుని కంఠం విని అశ్చర్యపోయాడు పేరయ్య. 'అప్పా! వచ్చే వినాయకచవితి నాడతనికి ఘనంగా ధనం సమకూరుస్తాను' అన్న గణపతి కంఠం విని మళ్ళీ ఆశ్చర్యపోయి లేచి కూర్చున్నాడు పేరయ్య. వెంటనే నిశ్శబ్దం, వారి మాటలు నిలిచిపోయాయి. అబ్బో కంకుభట్టెంత అదృష్టవంతుడు? లక్షాధికారి కాబోతున్నాడు. ఎలాగైనా ఆ ధనం పొందాలి అన్న పేరాశ పేరయ్య మనస్సులో ప్రవేశించింది.

మరుసటి రోజు కంకుభట్టు ఇంటికి వెళ్ళాడు పేరయ్య. సాదరంగా స్వయంపాకం సమర్పించాడు. ఇలాగా ప్రతి రోజూ స్వయంపాకం సమర్పించడానికి వచ్చే పేరయ్యను చూసి 'పేరయ్యా! స్వయంపాకం ఏదో ఒక రోజు ఇస్తారు నాలాంటివాళ్ళకు. కాని ప్రతి రోజూ నీవు ఇవ్వరాదు, నేను తీసికొనరాదు' అంటూ అడ్డుకున్నాడు. వినయాకచవితి రోజు నాకేమైనా సహాయం చేద్దువులే అన్నాడు పేరయ్య. నా వద్ద ఏముంది చెప్పు. రోజు గడవడమే కష్టం అన్నాడు భట్టు. అలా దిగులు పడవద్దు. వినాయకచవితి నాడు నీకేమాదాయం వస్తుందో దాన్ని నాకివ్వు చాలు అన్నాడు పేరయ్య. ఆ రోజు మాత్రం ఏమి వస్తుంది? వస్తే ఓ నాలుగు కొబ్బరి చిప్పలు, ఓ ఐదు రూపాయలు రావచ్చన్నాడు భట్టు. నీకేమొస్తే అది ఇవ్వు చాలు, అంతవరకు రోజు నేనిచ్చే ఈ కానుక తీసికో అంటూ ఓ ఒప్పందం చేసికొన్నాడు పేరయ్య.

వినాయకచవితి రానే వచ్చింది. ఉదయాన్నే దేవాలయం చేరుకొన్నాడు పేరయ్య. ఏమాశ్చర్యం! వినాయకుని బొడ్డులో నుండి బంగారు నాణ్యాలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Amma+Cheppina+Kathalu+Bommalato](http://kinige.com/book/Amma+Cheppina+Kathalu+Bommalato)**

* * *